నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శుభాంకర్, గగన్‌జీత్‌కు పారిస్ బెర్త్

12

ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన భారత గోల్ఫర్లు

ఆగస్టు 1 నుంచి 4 వరకు పోటీలు

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

బుధవారం WEDNESDAY 19.6.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 14 ‖ వెల (Price) రూ.6.50

ద్వాదశి

బుధవారం, సూర్యోదయం: 5-42, సూర్యాస్తమయం: 6-53. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: ద్వాదశి ఉదయం 7-29 వరకు, తదుపరి త్రయోదశి. నక్షత్రం: విశాఖ సాయంత్రం 5-23 వరకు. వర్జ్యం: రాత్రి 9-32 నుంచి రాత్రి 11-11 వరకు. రాహుకాలం: పగలు 12-17 నుంచి పగలు 1-56 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-51 నుంచి పగలు 12-43 వరకు. అమృతకాలం: ఉదయం 8-03 నుంచి ఉదయం 9-45 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

బీరుపోయిన మంత్రిగారు!

కొత్త లిక్కర్ బ్రాండ్లపై జూపల్లి ఆగ్రహం.. సమగ్ర విచారణకు ఆదేశం

- ఎక్సైజ్ మంత్రినైన నాకు తెల్వకుండా అనుమతులా?
- ఈ వ్యవహారం వెనుక ఉన్న వ్యక్తి ఎవరు? శక్తి ఎవరు?
- నన్ను బద్నాం చేశారు.. నా క్రెడిబిలిటీ గంగపాలైంది
- ఏ నిబంధనల ప్రకారం మీరు నిర్ణయం తీసుకున్నారు?
- అసలు దీనికంతటికీ కారణమెవరో నిగ్గు తేల్చాల్సిందే!
- హైదరాబాద్‌లో 2 పబ్బులకు అనుమతి ఇచ్చిందెవరు?
- ఓ మద్యం షాపునకు కొత్తగా పర్మిషన్ ఎట్లా ఇచ్చింద్రు?
- తక్షణమే విచారణ జరిపి, నివేదిక ఇవ్వండి: మంత్రి
- ఎక్సైజ్ కమిషనర్, బేవరేజెస్ కార్పొరేషన్ జీఎంకు ఆదేశం
- ఆబ్కారీ భవన్‌లో 4 గంటలపాటు అధికారులతో సమీక్ష

తెలంగాణలో కొత్త లిక్కర్ బ్రాండ్ల అనుమతి వ్యవహారం రేవంత్ సర్కారులో చిచ్చుకు కారణమవుతున్నదా? అసలు కొత్త బ్రాండ్లను తెస్తున్న సంగతి ఎక్సైజ్ మంత్రి, సీనియర్ నాయకుడైన జూపల్లి కృష్ణారావుకు తెల్వనే తెల్వదా? ఆయనను డార్క్‌లో ఉంచి వేరే 'వ్యక్తో-శక్తో' అసలు కథ నడిపించారా?

> కొత్త మద్యం బ్రాండ్ల వ్యవహారంతో తన ప్రతిష్ఠకు భంగం వాటిల్లిందని మంత్రి జూపల్లి ఆవేదన చెందుతున్నారా? మంత్రినైన తనను బైపాస్ చేసి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా బద్నాం చేశారని భావిస్తున్నారా? మంగళవారం ఎక్సైజ్ శాఖపై మంత్రి కృష్ణారావు 4 గంటల సుదీర్ఘ సమీక్ష జరిపిన తర్వాత విడుదలైన ప్రెస్‌నోట్ చూస్తే ఈ అనుమానాలే కలుగుతున్నాయని అంటున్నారు రాజకీయ పరిశీలకులు.

హైదరాబాద్, జూన్ 18 (నమస్తే తెలంగాణ): 'కొత్త మద్యం కంపెనీలకు అనుమతులెట్లా వచ్చినయ్? పర్మిషన్ ఇచ్చిందెవరు? వారికి అండగా ఉన్నదెవరు? నా శాఖలో నాకు తెల్వకుండా ఇదంతా ఎట్లా జరిగింది? నా క్రెడిబిలిటీ అంతా గంగపాలైంది. దీనికంతటికి ఎవరు కారణమో ముందు తేల్చండి. తక్షణమే సమగ్ర విచారణ జరిపి, నివేదికివ్వండి' అంటూ ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమీక్ష సమావేశంలో అధికారులపై జూపల్లి ఆగ్రహం వ్యక్తంచేయడంతోపాటు.. మీడియాకు విడుదల చేసిన ప్రకటనలోనూ అనుమతులను ప్రభావితం చేసింది ఎవరో తేల్చాలని ఆదేశించినట్టు స్పష్టంగా పేర్కొన్నారు. ఏకంగా మంత్రే ఇలా మాట్లాడటంతో కొత్త కంపెనీల రాక వెనుక, వాటి అనుమతులు 6వ పేజీలో

మంత్రులు బైపాస్

- అధికారుల పోస్టింగ్‌లలోనూ అదే తీరు
- మంత్రుల జాబితాలు బుట్టదాఖలు
- సొంత జిల్లాల్లోనే అధికారుల మార్పులు
- జీవోలు చూసి అవాక్కవుతున్న మంత్రులు

హైదరాబాద్, జూన్ 18 (నమస్తే తెలంగాణ): ఇటీవల ప్రభుత్వం భారీ సంఖ్యలో కలెక్టర్లను బదిలీ చేసింది. ఈ బదిలీలను చూసి దక్షిణ తెలంగాణకు చెందిన ఓ మంత్రి అవాక్కయ్యారట. తాను చెప్పిన వ్యక్తి పేరు కాకుండా కొత్త పేరు కనిపించడంతో.. ఇదెలా జరిగిందని రుసరుసలాడుతున్నారట. మరో మంత్రికైతే సొంత జిల్లా కలెక్టర్‌ను మారుస్తున్న విషయమే తెలియదని సమాచారం. ఐఏఎస్‌లు మాత్రమే కాదు.. మండల స్థాయి నుంచి ఐఏఎస్ అధికారుల వరకు ఇదే తంతు. తమకు ఫలానా అధికారులు కావాలని 5వ పేజీలో

లీకుల్లో బొంకులు

ఈఆర్సీ ఆమోదం నిజం

- ఈఆర్సీ అనుమతితోనే విద్యుత్తు కొనుగోలు
- అయినా లేదంటూ ప్రభుత్వ వర్గాల ప్రచారం
- 2015లో టీడీపీ నేతగా ఈఆర్సీకి రేవంత్ లేఖ



ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్తు కొనుగోలుకు అనుమతినిస్తూ 2017 మార్చి 31న ఈఆర్సీ ఇచ్చిన ఉత్తర్వులు

హైదరాబాద్, జూన్ 18 (నమస్తే తెలంగాణ): ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్తు ఒప్పందానికి సంబంధించి ఈఆర్సీ ఆమోదం లేదని ప్రభుత్వం సహా మరికొందరు గుడ్డిగా వాదిస్తున్నప్పటికీ ఆ రాష్ట్రంతో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ (పీపీఏ) జరిగిందనడానికి రెండు రాష్ట్రాల ఈఆర్సీలు జారీ చేసిన ఉత్తర్వులు సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నాయి. తెలంగాణను విద్యుత్తు కోతల నుంచి బయపడేసేందుకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఛత్తీస్‌గఢ్‌తో సంప్రదింపులు జరిపారు. విద్యుత్తు సరఫరాకు ఆ రాష్ట్రం అంగీకరించడంతో 2014 జూలైలో తొలుత సంప్రదింపులు జరిగాయి. అధికారుల మధ్య చర్చల తర్వాత రెండు రాష్ట్రాల విద్యుత్తు సంస్థల మధ్య పీపీఏ కుదిరింది. యూనిట్ విద్యుత్తును రూ. 3.90కు కొనుగోలు చేసేందుకు తెలంగాణ ఈఆర్సీ ఆమోదం తెలిపి మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్తు ఒప్పందానికి ఈఆర్సీ ఆమోదం ఉందని చెప్పడానికి ఇంతకుమించి ఉదాహరణ అవసరం లేదేమో! విద్యుత్తు కొనుగోలు ధరను నిర్ణయించే అధికారం ఛత్తీస్‌గఢ్‌కు కట్టబెట్టారంటూ కాంగ్రెస్ నేతలు మరో మెలిక పెడుతున్నారు. విద్యుత్తు చట్టం సెక్షన్ 64(5) ప్రకారం అంతరాష్ట్ర విద్యుత్తు ధరను.. సరఫరా చేస్తామని ముందుకొచ్చిన రాష్ట్ర ఈఆర్సీనే నిర్ణయించాలి. ఇదే ప్రకారం ఛత్తీస్‌గఢ్ ఈఆర్సీనే విద్యుత్తు ధరను ఖరారు చేసింది. టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే హోదాలో ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి 2015 అక్టోబర్ 16న ఈఆర్సీకి లేఖను రాశారు. అందులో పలు అభ్యంతరాలు లేవనెత్తారు. విచిత్రం ఏమిటంటే ఇప్పుడు ఆయన సారథ్యంలోని ప్రభుత్వమే పీపీఏకు ఈఆర్సీ అనుమతి లేదని అసత్య ప్రచారం చేస్తున్నది.

అసలు ఎప్పుడేం జరిగిందంటే?

విద్యుత్తు కొనుగోలు కోసం ఆ శాఖ అధికారులు 2014 జూలైలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో సంప్రదింపులు జరిపారు. జూలై 31, 2014లో అప్పటి 2వ పేజీలో

అదిలాబాద్ జిల్లా తలమడుగు సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న స్థానికులు, రైతులు

కరెంట్ కట్‌పై ఆగ్రహం

తలమడుగు సబ్‌స్టేషన్ ముట్టడి

తాంసి, జూన్ 18 : కరెంట్ కోతలను నిరసిస్తూ ఆదిలాబాద్ జిల్లాలో ప్రజలు, రైతులు విద్యుత్తు సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. కొన్ని రోజులుగా అప్రకటిత విద్యుత్తు కోతలు విధిస్తుండటంతో ఆగ్రహానికి గురైన జనం మంగళవారం తలమడుగు మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. అధికారులు ఎవరూ లేకపోవడంతో అరగంటకుపైగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, రైతులు మాట్లాడుతూ.. కొన్ని రోజులుగా మండల కేంద్రంలో పగలు రాత్రి తేడా లేకుండా గంటల తరబడి విద్యుత్తు సరఫరా నిలిచిపోతున్నదని అన్నారు. చిన్నపాటి గాలి, దుమారం వస్తే కూడా కరెంటు ఉండటం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కరెంటు కోతలకు సంబంధించి పలుమార్లు విద్యుత్తు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని అన్నారు. వేసవిలో ఎన్నో అవస్థలు పడ్డామని, వానకాలంలోనూ పరిస్థితిలో మార్పు లేదని వాపోయారు. భీంపూర్ మండలం నుంచి విద్యుత్తు సరఫరా కారణంగా సమస్యలు వస్తున్నాయని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించినా ఫలితం లేకుండా పోయిందని మండిపడ్డారు. కరెంటు సరఫరా మెరుగు పడకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న ఏఈ సతీశ్ ఆందోళనకారులతో ఫోన్‌లో మాట్లాడారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

4 గంటలుగా అంధకారంలో మంచిర్యాల 6

కోతలపై ప్రశ్నిస్తే బెదిరింపులు

- ఇదేం ప్రభుత్వమని ఎక్స్‌లో మహిళ ఆగ్రహం
- ఇంటి కొచ్చి మరీ బెదిరించారని అసహనం
- ట్వీట్ డిలీట్ చేయాలని బాధితురాలి ఇంటి దగ్గర కరెంటు సిబ్బంది బైఠాయింపు
- సిబ్బంది తీరుపై మళ్లీ బాధితురాలి ట్వీట్
- మద్దతుగా నిలిచిన మహిళా జర్నలిస్టు రేవతి
- పోలీసుల జోక్యంపై మండిపడుతూ పోస్టు
- విద్యుత్తుశాఖ తీరుపై కేటీఆర్ ఆగ్రహం

విద్యుత్తు సిబ్బంది తీరుపై మంగళవారం కృతిక అనే మహిళ చేసిన ట్వీట్

హైదరాబాద్ సిటీబ్యూరో, జూన్ 18 (నమస్తే తెలంగాణ): ప్రస్తుత సాంకేతిక యుగంలో తమకు ఎదురైన ఇబ్బందులు, చేదు అనుభవాలను ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వెల్లడించడం సర్వసాధారణం. ఒక మహిళ కరెంటు కోతలతో తనకు కలిగిన ఇబ్బందిని ఎక్స్ వేదికగా చెప్పడాన్ని విద్యుత్తు సిబ్బంది జీర్ణించుకోలేకపోయారు. ఆమె అడ్రస్ కనిపెట్టి ఇంటికి వెళ్లి మరీ బెదిరించారు. 'ట్వీట్ తొలగిస్తారా? లేదా? తొలగించేదాకా ఇక్కడి నుంచి కదిలేదిలేదు.. పైనుంచి మాకు ఒత్తిడి ఉన్నది' అని భయపెట్టారు. అసలే మహిళ.. ఆపై అద్దె ఇల్లు. చేసేదిలేక ట్వీట్‌ను తొలగించింది. ఈ విషయాన్ని కూడా ఎక్స్‌లో మళ్లీ పోస్టు చేసింది. 'ఎలాంటి ప్రభుత్వం ఇది..?!' (వాట్ కైండ్ ఆఫ్ గవర్నమెంట్ ఈజ్ దిస్) అంటూ అసహనం వ్యక్తంచేసింది. ఈ అంశాన్ని 6వ పేజీలో

లీకు వార్తలు.. జోకుడు పేపర్లు

ప్రభుత్వ వాట్సాప్ సందేశమే కొన్ని పత్రికలకు బ్యానర్

ధ్రువీకరించుకునేది లేదు.. వాస్తవాలు చూసేది లేదు

వండి వార్చిన అబద్ధాలే పతాక శీర్షికల్లో ప్రత్యక్షం

ప్లాంటెడ్ న్యూస్‌కి వేదికగా మారిన తెలుగు జర్నలిజం

సర్కారీ ప్రాపకం కోసం పణంగా విశ్వసనీయత

ఏ వార్త ఎక్కడ పెట్టాలో దిశ చూపుతున్న వైనం

అడ్డగోలు లీకులు.. అబద్ధాల రాతలు. విచక్షణ మరిచి తాము నమ్మిందే నిజమని ప్రజలతో నమ్మించే యత్నం. పదేండ్లు దాటినా తెలంగాణపై అదే కుట్ర. ఒడవని కుట్రల ముచ్చట. ఛత్తీస్‌గఢ్‌తో కేసీఆర్ ప్రభుత్వం చేసుకున్న విద్యుత్తు ఒప్పందంపై పచ్చ పత్రికలు అచ్చొత్తే అక్షరాలు 'ఆంధ్ర' అవశేషాలకు నిలువెత్తు సాక్ష్యాలు.

2

7 వేల కోట్ల కొనుగోళ్లలో 6 వేల కోట్ల నష్టమా?

- ఛత్తీస్‌గఢ్ విద్యుత్తుతో లాభమే జరిగింది కావాలంటే ఆధారాలతో సహా నిరూపిస్తా
- కేసీఆర్‌పై బురద జల్లే కుట్రే ఇదంతా
- కోమటిరెడ్డికి పౌరుషం ఉంటే యాదాద్రి ప్లాంట్ ప్రారంభోత్సవానికి వెళ్లొద్దు
- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి సవాల్

హైదరాబాద్, జూన్ 18 (నమస్తే తెలంగాణ): ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్తు కొనుగోలుకు సంబంధించి రూ. 7 వేల కోట్లు చెల్లిస్తే రూ. 6 వేల కోట్ల నష్టం ఎలా జరుగుతుందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్తు ఒప్పందంపై 2వ పేజీలో

అవినీతి జరిగిందని చెప్పలేను

మీడియాతో విద్యుత్తు జేఏసీ నేత రఘు

జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ ముందు హాజరు

విచారణకు హాజరైన ప్రొఫెసర్ కోదండరాం

2

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
Vencobb CHICKEN
Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate ₹67	Ex Farm Live Bird kg	Dressed with Skin kg
	139	233
	Retail Live Bird kg	Skin Less kg
	161	266

Conditions Apply
Issued in the interest of consumers

నీట్‌పై తప్పుంటే ఒప్పుకోండి

- 0.001% నిర్లక్ష్యమున్నా ఉపేక్షించొద్దు
- కేంద్రం, ఎన్టీఏకి సుప్రీంకోర్టు స్పష్టీకరణ
- ప్రధాని మోదీ మౌనంపై విపక్షాల ధ్వజం
- సిలబస్ పరిధి దాటి ప్రశ్నలు ఇచ్చారన్న ఎన్టీయే వాదనను తోసిపుచ్చిన ఎన్సీఈఆర్టీ

నీట్ నిర్వహణలో కేంద్రం వైఫల్యాన్ని నిరసిస్తూ రాజ్‌భవన్ వద్ద బీఆర్ఎస్వీ కార్యకర్తల ఆందోళన

> దేశవ్యాప్తంగా వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే నీట్-యూజీ వివాదంపై పరీక్ష నిర్వహణ సంస్థ ఎన్టీయేకు సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసింది. అవకతవకలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా మంగళవారం కీలక వ్యాఖ్యలు చేసింది. 'బాధ్యత గల సంస్థగా మీరు న్యాయంగా వ్యవహరించాలి. తప్పు ఏదైనా జరిగితే, అవును జరిగిందని ఒప్పుకోవాలి. అప్పుడే మీ పనితీరుపై విశ్వాసం కలుగుతుంది' అని న్యాయస్థానం స్పష్టంచేసింది. మరోవైపు నీట్ అక్రమాలపై దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆప్ నిరసన చేపట్టగా.. హైదరాబాద్ రాజ్‌భవన్ వద్ద బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆందోళనకు దిగింది.

7

కర్ణాటకలో బస్సు చార్జీల మోత?

రవాణా అధికారులతో చర్చిస్తానన్న సీఎం సిద్ధరామయ్య

బస్సు చార్జీలు పెంచి చాలా కాలమైందంటూ వ్యాఖ్య

పెట్రోల్, డీజిల్‌పై సేల్స్ ట్యాక్స్ పెంపునకు సమర్థన

7

టీచర్ల ప్రమోషన్లు కోర్టు ధిక్కారమే

వెంటనే వెనక్కి తీసుకోవాలన్న హైకోర్టు ధర్మాసనం

పాఠశాల విద్యాశాఖ తీరుపై ఆగ్రహం 6

అతిథి గృహమా? క్యాంప్ ఆఫీసా?

- ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో వేగంగా నిర్మాణం
- రూ. 7 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

హైదరాబాద్, జూన్ 18 (నమస్తే తెలంగాణ): మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ) ప్రాంగణంలో ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో కడుతున్నది అతిథి గృహమా? లేక సీఎం క్యాంప్ కార్యాలయమా? అనే అనుమానాలు నెలకొన్నాయి. అధికారులు ఇది ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ అతిథి గృహమని చెబుతున్నా ఇక్కడ ఇప్పటికే అనేక క్వార్టర్లు ఉండగా 5వ పేజీలో

దరఖాస్తు చేస్తే అరెస్ట్!

ఖమ్మం బీఆర్ఎస్ కార్పొరేటర్ కర్నాటికి సంకెళ్లు

59 జీవో కింద భూమి రెగ్యులరైజేషన్‌కు దరఖాస్తు

పొజిషన్‌లో లేడని తిరస్కరించిన అధికారులు

దరఖాస్తు ఎందుకు చేశారంటూ అదుపులోకి

బీఆర్ఎస్ ఆందోళన.. కోర్టు జోక్యంతో విడుదల

రఘునాథపాలెం, జూన్ 18: ఖమ్మం మున్సిపల్ ఫ్లోర్ లీడర్, బీఆర్ఎస్ నేత కర్నాటి కృష్ణను ఖమ్మం జిల్లా ఖానాపురం హవేలీ పోలీసులు మంగళవారం అక్రమంగా అరెస్ట్ చేశారు. తెల్లవారుజామున 6 గంటలకే ఆకస్మికంగా ఇంటికొచ్చిన పోలీసులు.. విచారణ పేరుతో అరెస్ట్ చేసి స్టేషన్‌కు తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఆ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో స్టేషన్ వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. అక్రమంగా అరెస్ట్ చేసిన తమ నాయకుడిని తక్షణమే విడుదల చేయాలని ఖమ్మం ఏసీపీ రమణమూర్తికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా మచ్చలేని నాయకుడిగా పేరున్న 41వ డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాపాలన పేరుతో అధికారం చేపట్టిన కాంగ్రెస్.. బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేసి అక్రమంగా కేసులు పెడుతున్నదని 3వ పేజీలో